

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శుక్రవారం 18- 04 - 2025

4 పేజీలు




# పవన్ కళ్యాణ్ తోనే పిఠాపురం అభివృద్ధి





## ఇన్చార్జి మర్రెడ్డి

గొల్లప్రోలు ఏప్రిల్ 17 మనం న్యూస్, పిఠాపురం నియోజకవర్గ దశ దిశలు మారబోతున్నాయని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కూటమి ప్రభుత్వం కొట్టుబడి ఉందని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గురువారం పిఠాపురం జనసేన పార్టీకార్యాలయంలో మీడియా కు వివరించారు నియోజకవర్గంలో జనసేనపార్టీపిఠాపురంపురోగతిలక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 22 కోట్లు ప్రభుత్వ నిధులతో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణ పనులు 11 కోట్లతో బీటీ రోడ్లు గొల్లప్రోలు జగనన్న కాలనీ బిర్జి నిర్మాణానికి 4 కోట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందని ఇంచార్జ్ మర్రెడ్డి పేర్కొన్నారు గొల్లప్రోలు పట్టణ ప్రథమ వార్డుగా చెప్పుకునేసూరంపేట40 సంవత్సరాల నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం సూరంపేట ప్రజలకు సురక్షిత మంచినీరు రైల్వే అనుమతులతో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ సదుపాయం రైతు సంక్షేమానికి కట్టుబడి వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రణాళికలుసిద్ధం చేశారని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు అలాగే రానున్న 4 సంవత్సరాలలో పిఠాపురాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే పిఠాపురం శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని పిఠాపురంజనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి విలేకరులసమావేశంలోతెలియపరిచారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పిల్లా శివకుమార్ చెల్లి పోయిన సతీషు బస్సా చిట్టిబాబు మామిడాల సూరిబాబు పర్ల రాజా తదితర జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వీర మహిళలు ఇన్చార్జి వెంట సమావేశంలో పాల్గొన్నారు

# కందుకూరు పురస్కారం అందుకున్న మానాపురంకు మంత్రి నిమ్మల అభినందనలు



పాలకొల్లు, ఏప్రిల్ 17,మనం ప్రతినిధి:కందుకూరు పురస్కారం అందుకున్న మానాపురం సత్యనారాయణ కందుకూరి వీరేశలింగంజన్మదినోత్సకందుకూరు పురస్కారం మానాపుర సత్యనారాయణ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందుకున్న విషయం విధితమే .పాలకొల్లు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ జిల్లా కందుకూరు పురస్కారాన్ని మంత్రి కందుల దుర్గేష్, నాటక అకాడమీ చైర్మన్. జిల్లా కందుకూరి రంగస్థలం పురస్కారాన్ని అందుకున్న మానాపురం సత్యనారాయణ ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుప్రత్యేకంగా అభినందించారు . మానాపురం సత్యనారాయణ నుఅభినందించిన వారిలో పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, ఉపాధ్యక్షులు డాక్టర్ కెఎస్పిఎన్ వర్మ, విటాకుల రమణ, జక్కంపూడి కుమార్ ,కొనిజేటి గుప్త దాసరి నాని ,రెడ్డి వాసు, షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి నడపని శ్రీనివాస్ ,అంగర వీరభద్ర కుమార్ ,కొల్లి కొండ ప్రసాద్, జి ఎస్ ఎన్ రవి ,పట్టణ నటీనట సంక్షేమ సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తాళాబత్తుల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు గుడాల హరిబాబు ,కొంతేరు యూత్ క్లబ్ కార్యదర్శి గంటా ముత్యాలరావు నాయుడు తదితరులు అభినందించారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



పాలకొల్లు, ఏప్రిల్ 17,మనం ప్రతినిధి :రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలంలో 1.71 కోట్ల రూపాయల నిధులతో గ్రావెల్ రోడ్లు నిర్మాణాలకు మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం ఒక తట్ట కంకర కూడా రైతు రోడ్ల కోసం వేయలేని దుస్థితి అని విమర్శించారు. పాలన అంటే ఎలా ఉండాలో ఉదాహరణ చంద్రబాబు అని, పాలన అంటే ఎలా ఉండకూడదు ఉదాహరణ గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి నిమ్మల అన్నారు. రైతే రాజని రైతే దేశానికి వెన్నెముకని కూటమి ప్రభుత్వం గుర్తించిందని ఆ లక్ష్యంతో ముందుకెళ్తుందని తెలిపారు.రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం పెట్టిన 1650 కోట్ల రూపాయలు బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించడం జరిగిందని, ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటలలో ధాన్యం సొమ్ములు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పనిముట్లు 50%రాయితీ రైతులు కు ఇస్తున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాలు పాటు రైతుల గురించి పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం అవసరమా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నైతిక విలువలు కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ చిట్టూరి కనక లక్ష్మి,ఏడుకొండలు, సర్పంచులు భూపతి రాజు ఇందిరాదేవి, దిడ్ల మని వజ్రం, నడపన శ్రీనివాసరావు,, తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు, శివదేవుని చిక్కాల గ్రామ కార్యదర్శి ఎస్ సుధారాణి, మండల టిడిపి అధ్యక్షుడు కోడి విజయభాస్కరరావు,నీటి సంఘం అధ్యక్షులు గొట్టుముక్కలు సూర్యనారాయణ రాజు, ఇంటి శ్రీరాముడు, పాముల రజిని, గోపిరాజు, అందే వీరభద్రం, పెద్దింటి శ్రీనివాస్, వడ్డే గని, పెదబాబు, నడపని జగపతి, పడమట మావుళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ ఇంద్రకీలాద్రిపై భారీ చోరీ

- కారులో ఆభరణాలు మాయం,
- కొండపై పనిచేయని సీసీ కెమెరాలు..

విజయవాడ ఏప్రిల్ 17 మనం ప్రతినిధిబెజవాడ ఇంద్రకీలాద్రిపై హైదరాబాద్‌కు చెందిన భక్తులు నిలువుదోపిడీకి గురయ్యారు. కారులో ఉంచిన 272 గ్రాముల బంగారం చోరీకి గురైంది.ఘాట్ రోడ్డు ఓంకారం టర్నింగ్ పాయింట్ వద్ద కారులో ఉంచిన 25 కాసుల బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. హైదరాబాద్ నుంచి అమలాపురంలో జరిగే పెళ్లికి వెళ్తూ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు దర్శనం పూర్తి చేసుకుని వచ్చేసరికి నగలు మాయం అయ్యాయి.దుర్గగుడిలో అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల నగలు చోరీకి గురైన ఘటనపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. ఈ క్రమంలో కొండపై సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వెలుగు చూసింది.కారులో ఉన్న లగేజీ ఎలా ఉన్నది అలాగే ఉండగా ఆభరణాలు ఉన్న బ్యాగ్ మాత్రం మాయమైంది. మొత్తం 272 గ్రాముల బంగారం చోరీకి గురైన ఘటనపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ రాజేంద్ర నగర్ ప్రాంతానికి చెందిన స్థిరాస్తి వ్యాపారి అచంట దుర్గారావు మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి అమలాపురంలో జరగనున్న పెళ్లికి హాజరయ్యేం దుకు కారులో వచ్చారు.అమలాపురం వెళ్లే దారిలో దుర్గమ్మను దర్శనం చేసుకుందామని ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి వచ్చారు. ఘాట్ రోడ్డు ఓంకారం మలుపు వద్ద కారును పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లారు. వారు క్యూ లైన్లలోకి వెళ్లిన సమయం అమ్మవారికి నివేదన చేసే సమయం కావడంతో దర్శనం నిలిపేశారు. దీంతో వారంతా క్యూలైన్లలో రెండు గంటల పాటు ఉండి పోవాల్సి వచ్చింది.కారు ఎక్కువ సేపు పార్క్ చేసి ఉండటంతో గుర్తు తెలి యని వ్యక్తి డోర్ అద్దం కూడా పగల కొట్ట కుండా తలుపులు తెరిచి కారు లోపల ఉన్న బంగారు ఆభరణా లను అపహరించాడు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని బాధిత కుటుంబం సభ్యులు చెబు తున్నారు. కారు డోర్ తాళం వేయడం మరిచిపోవడంతో చోరీ జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

### పని చేయని సీసీటీవీలు..


దుర్గగుడి ప్రాంగణంలో భారీ చోరీ జరిగినట్టు సమాచారం అందడంతో పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రైం డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వేలి ముద్రలను క్లూస్ సిబ్బంది సేకరించారు. ఈ క్రమంలో దుర్గ గుడిపై భద్రతా వైఫల్యాలు వెలుగు చూశాయి.



### పనిచేయని సీసీ కెమెరాలు

టీటీడీ తర్వాత ఏపీలో అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే దుర్గగుడిపై భద్రతా వైఫల్యం వెలుగు చూసింది. ఘాట్ రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయని విషయం వెలుగు చేసింది. వీటి నిర్వహణకు భారీగా ఖర్చు చేస్తున్నా ఉపయోగం మాత్రం లేకుండా పోయింది.ఘాట్ రోడ్డు ఓంకార మలుపు వద్ద సీసీ కెమెరాలు గత కొంతకాలంగా పని చేయడం లేదని పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలను పర్యవేక్షిం చేందుకు గతంలో ప్రత్యేకంగా సిబ్బంది ఉండేవారు. వన్‌టౌన్ పోలీసులు, దేవస్థానం సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ ఉద్యోగులు సమన్వయంతో సీసీ కెమెరాలను పర్యవేక్షించేవారు. ఆలయ పరిసరాల పర్యవేక్షణ బాధ్యత తమది కాదంటే తమది కాదని ఎవరికి వారు తప్పుకోవడంతో ఈ పరిస్థితి వచ్చింది.దుర్గగుడిలో జరిగే ప్రతి ఉత్సవంలో పెత్తనం చేసే పోలీసులు ఆలయ భద్రత విషయాన్ని మాత్రం విస్మరించడం విమర్శలకు దారి తీస్తోంది. ఆలయ వ్యవహారాల్లో వేలు పెడుతూ అసలు బాధ్యతలు మాత్రం గాలికొదిలేశారనే ఆరోపణలు విజయవాడ పోలీసులపై ఉన్నాయి.

# అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించండి





## బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

విజయవాడ ఏప్రిల్ 17 మనం ప్రతినిధి ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారు. రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లై భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది.గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు... కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందన్నారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపేరన్నారు..ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు... ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగింది అన్నారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేరే హౌస్ గోడౌన్ లో వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు..

# దీపం -2 పథకంతో ప్రతి పేదవాడి ఇంట్లో దీపపు కాంతులు

## ఆయిల్ కంపెనీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్





విజయవాడ ఏప్రిల్ 17 మనం బ్యూరో ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ రోజు విజయవాడలోని సివిల్ సప్లై భవన్ లో ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలో భాగంగా ప్రతి ఆడబిడ్డకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాలన్న వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం నిజం చేస్తోందని తెలిపారు. మార్చి 31న బుక్ చేసుకున్న లబ్ధిదారులకు ఏప్రిల్ నెలలో సిలిండర్ డెలివరీ అయిన తరువాత సబ్సిడీ జమలో సాంకేతిక సమస్యలు తలెత్తిన విషయాన్ని ఆయిల్ కంపెనీలు మంత్రి దృష్టికి తీసుకువచ్చాయి.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అట్టి లబ్ధిదారుల ఖాతాల్లో సబ్సిడీని వెంటనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దీపం-2 పథకం పై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఇప్పటి వరకు 99.22 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్ ను ఉపయోగించారని మంత్రి వెల్లడించారు. దీపం-2 పథకానికి ప్రభుత్వం రూ.2,684 కోట్లు కేటాయించిన విషయం గుర్తుచేశారు.లబ్ధిదారులు సాధారణ పద్ధతిలో ముందుగా సిలిండర్ కు పూర్తి ధర చెల్లించి బుక్ చేయాలి. పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో డెలివరీ జరుగుతుంది. అనంతరం 48 గంటలలోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలోకి తిరిగి జమ అవుతుంది.ఒక సంవత్సరం లో 3 ఉచిత సిలిండర్లను నాలుగు నెలల వ్యవధిలో బుక్ చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఏవైనా సమస్యలు, సమాచారం లోపాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లై కమిషనర్ సౌరభ్ గౌర్, ఎండి మనజీర్ జిలానీ, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు (ఐఓసీ హెచ్ పి సి ఎల్ బీపీసీ) మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తీసుకోవలసిన ఆహారంపై అవగాహన కల్పించిన డాక్టర్ వాసవి.



పోడూరు ఏప్రియల్ 17 మనం న్యూస్ : పాలకొల్లు ప్రాజెక్టు, పోడూరు మండలంలోని పోడూరు సెక్టార్ సూపర్వైజర్ కె మోహనరాని ఆధ్వర్యంలో, పోడూరు పీహెచ్సీ లో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసవి మక న్యూట్రిషన్ గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లలకు అప్పేటైల్ పరీక్షలు చేసి డాక్టర్ వాసవి తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే ప్రిస్క్రిప్షన్ రాసి తల్లులకు,పిల్లలకు ఏ ఆహారం పెట్టాలి ఏ టైం లో పెట్టాలి అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కవితోత్సవానికి కవిరత్న డా.బాలచందర్ కు ఆహ్వానం.



పెనుగొండ ఏప్రియల్ 17 మనం న్యూస్ : నిరంతరం సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థగా పేరొంది సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న నాన్ స్టాప్ కార్యక్రమాలతో ముప్పది రెండు ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సంస్థ ఐ యస్ ఓ గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ సాహితీ సంబరాలు శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు మే 10, 11 తేదీలలో మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపం ఏలూరులో జరుగనై యున్న ప్రపంచ కవితోత్సవంలో పాల్గొనడానికి ప్రముఖ కవి రచయిత గాయకుడు ఆస్కా చైర్మన్ మానవత పూర్వ అధ్యక్షులు ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ బాలచందర్ సాదే కు సంస్థ సి ఈ ఓ డా. కత్తిమండ ప్రతాప్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం మరియు కార్యవర్గం ద్వారా తనకు ఆహ్వానం అందినట్లు డాక్టర్ బాలచందర్ సాదే విలేఖరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.కె రామచంద్రరాజు ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు అభిమానులు డా.బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

## జనసేన పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు, పదవులు

### జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను



విజయవాడ ఏప్రిల్ 17 మనం న్యూస్ జనసేన పార్టీలో పార్టీ ఉన్నతి కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు పదవులలో ప్రాధాన్యత తప్పనిసరిగాలభిస్తుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.గురువారం విజయవాడ లోని పార్టీ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉదయభాను నవ్య శ్రీ ని ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడిన వారికి పదవులు లభిస్తాయని అన్నారు. మైలవరం మార్కెట్ యార్డు పరిధిలోని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని సూచించారు. జనసేన నాయకులందరూ సమన్వయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అక్కల గాంధీ నేతృత్వంలో మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేస్తున్నారని సామినేని అభినందించారు.ఈ కార్యక్రమంలో మైలవరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు వై నాగేశ్వరరావు, రెడ్డిగూడెం మండలం అధ్యక్షులు కాంతారావు, జి కొండూరు మండల అధ్యక్షులు వై ఎల్. నరసింహారావు రావు, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, మైలవరం పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, జగ్గయ్యపేట జనసేన నాయకులు షోకత్ అలీ, విజయవాడ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, పార్టీ నేతలు రాగాల నాని, మెరుగు నాగేశ్వర రావు, పడి శాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో ఘనంగాదేవినేని రాజశేఖర్ (నెహ్రూ) వర్ధంతి

### నియోజవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన నివాళులు ,రొట్టె పళ్ళు పంపిణీ



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 మనం న్యూస్దివంగత నేత మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దివంగత నేత మాజీ మంత్రివర్యులు దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దేవినేని నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వట్టెం మనోహర్, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఏలూరి శివాజీ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు లాహోరి బద్దు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శులు మాతంగి నాగబాబు, వేముల మల్లేశ్వరరావు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీశ్, మాజీ విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు గౌడ్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ రాజు, నియోజకవర్గ బీసీ సెల్ విభాగా అధ్యక్షుడు జవ్వాజి నరసింహారావు, నియోజకవర్గ అంగనవాడి విభాగ అధ్యక్షురాలు ధరావత్ శ్యామల, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు, షేక్ మునిరా బేగం, పట్టణ ప్రచార విభాగ అధ్యక్షుడు గోగుల వెంకయ్య పట్టణ కార్మిక విభాగ అధ్యక్షుడు గంగోలు వినోద్ కుమార్, పట్టణ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దారెల్లి మహేష్ , పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్న కుమార్, పట్టణ వాలంటీర్ విభాగ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ , మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూడపాటి శేషగిరిరావు, ఉప్పెల్లి పెంటయ్య, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, షేక్ ఖాదర్ బాబు, దొంగల రాంబాబు, గొర్రెపాటి బుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## రావులపాలెం శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

### ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు.





రావులపాలెం ఏప్రిల్ 17 మనం న్యూస్. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్ఫ్ ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచిన రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. ఇటీవల జరిగిన ఈ పరీక్షలలో గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్ టాప్ గెలుచుకున్న సజ్జా హర్షద్ ను, మొదటి బహుమతిగా టాబ్ ను అందుకున్న నంబు వి వి సాయి రిత్విక్ ను ఎమ్మెల్యే దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ నరేష్, రావులపాలెం ప్రిన్సిపాల్ జగదీష్, కొత్తపేట ప్రిన్సిపాల్ జి శివరాం, డీన్ కె ప్రసాద్, వై ఎస్ ఎన్ మూర్తి, ఏవో రాజు, (ఐ న్ టి ఎస్ ఓ) ఇన్చార్జ్ ప్రభాకర్, ఇన్చార్జెస్ కుమారి, రాజేశ్వరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన కల్వర్టు లెవలింగ్ పనులు.



పనులు పర్యవేక్షించిన తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్.





మైలవరం ఏప్రిల్ 17 మనం న్యూస్:స్థానిక దేవుని చెరువుని రహదారులకు మహర్దశ పట్టుకుంది. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశించిన 24 గంటల్లో 24 క్యూబిక్ మీటర్ల పనుల లెవలింగ్ ను స్థానిక కూటమి నాయకులు పూర్తి చేశారు. ఇటీవల పూరగుట్టలో సిమెంట్ రహదారుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కి కల్వర్టు వద్ద లెవలింగ్ సరిగా లేక రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని స్థానిక ప్రజలు తెలియజేశారు. దీని లెవెలింగ్ చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ పనులు చేపట్టాలని స్థానిక నాయకులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సూచించారు. ఎమ్మెల్యే వసంత ఆదేశాలతో దేవుని చెరువులో కల్వర్టు వద్ద లెవలింగ్ పనులను చేపట్టారు. 24 గంటల వ్యవధిలోనే పనులు పూర్తి చేశారు. కల్వర్టుకు నలువైపులా 24 క్యూబిక్ మీటర్ల లోతులో సిమెంట్ కాంక్రీటును వేసి కల్వర్టును లెవల్ చేశారు. దీనివల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది తొలగిపోయింది. స్థానిక నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పర్యవేక్షణలో పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా దేవుని చెరువు నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవుని చెరువులో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పాలనలో దాదాపుగా అన్ని రోడ్లు సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. సమస్య చెప్పగానే 24 గంటల్లోగా తక్షణమే పరిష్కారం చూపినందుకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి స్థానిక ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## సిట్ దర్యాప్తులో వాస్తవాలు ప్రజలకు తెలియకుండా దృష్టి మరలించేందుకే వైసిపి గోవులు మరణించా అంటూ తప్పుడు ప్రచారం

### ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 మనం న్యూస్సిట్ దర్యాప్తులో వైసీపీబండారం బయటపడుతుందోనని ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికే టీటీడీ గోశాలలో ఆవులు మరణించాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రినెట్టెం శ్రీరఘురామ్ ఆరోపించారు. గురువారం జగ్గయ్యపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ మాట్లాడుతూటీటీడీలో గత 5 సంత్సరాల పాలనలో జరిగిన దారుణలపై కూటమి ప్రభుత్వం సిట్ దర్యాప్తుపై పూర్తి విచారణ జరుగుతున్న సమయంలో వైసీపీ వాళ్ల యొక్క బండారం ఎక్కడ బయటపడుతుందో అనే పరిస్థితుల్లో టీటీడీ గోశాలలో ఆవులు మరణించాయని భూమన కరుణాకరరెడ్డి ప్రచారాన్ని మొదలుపెట్టాడు అని అన్నారు.భూమనకు, భూమన కుటుంబానికి దేవుడి మీద నమ్మకం లేదు, మొదటి నుండి భూమన హేతువాది, ఏ దేవుడిమీద నమ్మకం లేని వ్యక్తులు ఏ సాంప్రదాయం, మతం మీద నమ్మకంలేని జగన్మోహన్రెడ్డి భూమనను గత ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్ చేసింది అక్కడ మాఫియా తరహాలో దేవుడి సొమ్మును దోచుకున్నారని నెట్టెం అన్నారు. జగన్మోహన్రెడ్డి ఎప్పుడూ లేని విధంగా టీటీడీలో 36 మందిని బోర్డు మెంబర్లుగా చేస్తే దాన్ని హైకోర్టు కొట్టివేయడాన్ని గుర్తుచేశారు, అంటే ఏమాత్రం కూడా తిరుపతి ఆలయ పవిత్రతపై ఒక నమ్మకం, విశ్వాసం లేకుండా, స్వామి వారి భక్తుల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా దోచుకున్నారు. చాలా చోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలంటూ భారీ అవినీతి చేశారు అని నెట్టెం అన్నారు.కాలం చెల్లిన దాణా, మందులిచ్చి కొన్ని వందల గోవులు చనిపోవడానికి అక్కడ ఆస్కారం కల్పించారు. సిట్ దర్యాప్తులో గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి అరాచకాలన్నీ బయటపడుతున్నాయి అని. రాజశేఖరరెడ్డి ఆనాడే తిరుమలను 7 కొండలు కాదు 2 కొండలను చేయడానికి ప్రయత్నించి దడిచి వెనక్కి పోయాడు, అధికారంలో వున్నా,ప్రతిపక్షంలో ఉన్నా తిరుమల పవిత్రతను దెబ్బతీయడానికి వైసీపీ పూనుకుంది. తప్పుడు వార్తలు, ఫేక్ న్యూస్తో ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా చేస్తున్నారు, ఇది వైసీపీ రాజకీయ చిహ్నానికి ఇది నిదర్శనం అన్నారు.జగన్కి దేవుడి మీద నమ్మకమున్నట్లయితే తాను క్రిస్టియన్ అని అందరికీ చెప్పుకునేవాడు, తాను ఇంట్లో బైబిల్ చదువుతానని మనందరికి చెప్పాడు మరి బైబిల్ చదువుకునే వ్యక్తి పరిపాలన అధినేతగా తిరుమల స్వామి వారి దర్శనానికి వెళ్తే అక్కడ కోట్లాది మంది భక్తుల యొక్క మనోభావాలు దెబ్బతినకుండా ఒక డిక్లరేషన్ ఇచ్చి లోనకి పోవాల్సింది పోయి ఏ రకంగా వ్యవహరించాడో ప్రజలందరూ చూశారని నెట్టెం రఘురాం అన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి ఆమె రష్యన్ అమ్మాయి అయినా ఈ దేవుడి మీద నమ్మకం ఉంది నేను వస్తానని డిక్లరేషన్ ఇచ్చి దేవుడికి తలనీలాలు సమర్పించుకుని, అక్కడ అన్నదానాన్ని నిర్వహించటం జరిగింది. అదే నిజంగా చేయాల్సిన పద్ధతి, సాంప్రదాయం లేకపోతే జగన్మోహన్రెడ్డి చేసినటువంటి విధానామా అనేది కోట్లాది మంది గమనించా లని నెట్టెం రఘురాం అన్నారు. జగన్మోహన్రెడ్డి అనుసరించిన విధానాలు నచ్చకే ప్రజలు పక్కన పెట్టారని ఈనాటికి కూడా వారిలో మార్పు రాకపోతే ఇక ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. తిరుమలలో సర్వం కల్తీ చేశారు, బహిరంగ మార్కెట్లో ఉన్న నెయ్యి కిలో రూ.700 ఉన్నదాన్ని రూ.320కి కొనుగోలు చేశారు ఆరకంగా దేశంలో ఎక్కడైనా రూ.320 కిలో మరి లభిస్తుందా అనేది చాలా ఆశ్చర్యకరమైన విషయం, నాణ్యతని పట్టించుకోకుండా స్వామివారికి కైంకర్య సేవలకు అనుమతిచ్చారు, అలాగే ఎన్నెన్ని దారుణాలు రివర్స్ టెండరింగ్ ద్వారా సామర్థ్యంలేని వైష్ణవి డెయిరీకి కూడా 14లక్షల లీటర్ల కాంట్రాక్టు ఇచ్చి స్వామి వారి ప్రసాదాలను కల్తీ చేశారు, 5 కోట్లను వైష్ణవి డెయిరీకి చెల్లించారు, ఇలాంటి లెక్కకు మిక్కిలి ఎన్నో దారుణాలు అక్కడ ఉన్న పరిస్థితిలో ఇవన్నీ బయటపడబోతున్నాయి, టీటీడీకి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని విజిలెన్స్ నివేదిక ఈపాటికే వచ్చింది, 2023 ఏప్రిల్ 6న ఆవులకు నాచు పట్టిన నీరు, కుళ్లిన దానా ఇచ్చారని, విజిలెన్స్ నివేదిక ప్రకారం దాణా పురుగులతో నిండిపోయి దుర్వాసనతో బాగా తడిగా ఉన్నట్లు, మందులు, దాణా మరియు గడ్డి సేకరణకు సంబంధించి ఎలాంటి ప్రమాణాలు పాటించలేదని, అలాగే కాలం చెల్లిన ఔషధాలను వినియోగం ఇప్పటికే విజిలెన్స్ నివేదించింది. ఇలాంటి పరిస్థితుల్లో హరినాథరెడ్డి గోశాలకి విజిలెన్స్ వాళ్లను రాకుండా అడ్డుకున్న వైనం కూడా తెలుస్తుంది, అంటే ఎంత దుర్మార్గం ప్రవర్తించారు, ఎలా దోపిడీ చేశారనేది స్పష్టమైంది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు టీటీడీ గోశాలలను పూర్తిగా పారదర్శకంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తావుంది, వెంకటేశ్వరస్వామికి చంద్రబాబు ప్రథమ భక్తుడు, టీటీడీ చైర్మన్గా ఉన్న టీవీ5 నాయుడు ప్రథమ భక్తులు, వీరిద్దరి హయాంలో అక్కడ ఏమాత్రం అవినీతి, అక్రమంగాని జరగడానికి వీల్లేదని మొత్తం రాష్ట్రమంతా అందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే తిరుపతి తిరుమల దేవస్థానం నిర్వహణ పారదర్శక ంగా ఉంటుందనేది చరిత్ర చెప్పే సాక్ష్యం. గత 5 సంతవ్సరాల పాలనలో టీటీడీ నిర్వహణ కంటే నేడు చాలా బాగుందని శ్రీవారిని దర్శించుకున్న కోట్లాది మంది భక్తులు చెబుతున్నారు. ఇలాంటి పారదర్శకంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పుడు వైసీపీ వాళ్లు దుర్మార్గంగా చిత్రించడమనేది చాలా హేయమైన చర్య, ఇది వైసీపీ దివాళకోరుతనానికి తార్కాణ మనీ నెట్టెం రఘురాం అన్నారు.

### సర్పంచ్‌ల సంఘం నేత ముల్లంగి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న అరాచకాలు, అభియోగాలు, రాష్ట్రంలో వున్న 5 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు. టీటీడీ గోశాలలో ఆవుల మరణించాయని భూమన అబద్ధాలు చెబుతున్నారు. భూమన హిందూ కాదు, అతన్ని టీటీడీ చైర్మన్గా నియమించినప్పుడు అప్పుడు ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించిందన్నారు. భవిష్యత్తులో దేవాలయాలపై పోస్టులు పెట్టి, ప్రేలాపనలు పేలితే వైసీపీ నాయకులు తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్ తాళ్లూరి వెంకటేశ్వర్లు అన్నెబోయిన రాణి సంక భాస్కర్ సంక వెంకట్రావు ఇన్నమూరి రాజు షేక్ అన్వర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చొరవతో జయంతిపురం గ్రామంలో తీరిన త్రాగినీటి కష్టాలు.





జగ్గయ్యపేట ఏప్రిల్ 17 మనం న్యూస్బిజగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో హరిజనవాడ నందు 7 వ వార్డు లో త్రాగునీటి సమస్య కారణంగా గ్రామ ప్రజలు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన శాసనసభ్యులు తాతయ్య పంచాయతీ అధికారులతో మాట్లాడి గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య ఉండకూడదని బోర్ వేసి, మోటర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు దాహార్తిని తీర్చేందుకు బోర్ ను ,మోటర్ ను ఏర్పాటు చేశారు. గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.పెంటేల వారి గూడెం లో రెడ్డి చెరువు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్ భూమిపూజ వత్సవాయి మండలం పెంటల వారి గూడెం గ్రామంలో రెడ్డి చెరువు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెంట్యాల వారి గూడెం డబ్బాకుపల్లి పోలంపల్లి పోచవరం తదితర గ్రామాలకు సంబంధించిన నేతలు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి





- కొత్తపేట నియోజకవర్గ నాలుగు మండలాలకు మండల అధ్యక్షులు ఎంపిక.
- కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రౌతు ఈశ్వరరావు.

కొత్తపేట ఏప్రిల్ 17 మనం న్యూస్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట మండలాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు తెలిపారు. గురువారం జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు చేతుల మీదుగా నూతన మండల అధ్యక్షుల నియామక పత్రాలను అందించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని గ్రామాల్లోనూ పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం అధికారి పార్టీ ప్రజలకు ఏమి చేసిందేమీ లేదని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రావులపాలెం మండల అధ్యక్షులుగా కొప్పాల రాంబాబు, ఆలమూరు మండల అధ్యక్షులుగా నక్క సుబ్బారావు, కొత్తపేట మండల అధ్యక్షులుగా పల్లి విజయ్ కుమార్, ఆత్రేయపురం మండల అధ్యక్షులుగా కంటిపూడి నాగేంద్ర ప్రసాద్ చౌదరి లను నియమించి వారికి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు (కాశి) పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

# లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అపోహలు విడనాడాలి

గాంధీనగర్ ఏప్రిల్ 17 మనం న్యూస్:- లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అపోహలు విడనాడాలని, లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీఅనేది లేజర్ సోర్స్‌ను ఉపయోగించి కళ్ళల్లోని కార్నియా వొంపును సరిదిద్దడం ద్వారా రోగికి కళ్ళద్దాల అవసరం లేకుండా సహాయపడే ఓ ప్రక్రియ అని ఎల్వీపీఈఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రేరణా శెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి క్యాంపస్ లో లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సను సాధారణంగా మైయోపియా (హ్రస్వ దృష్టి), హైపర్‌మెట్రోపియా (దూర దృష్టి లోపం), ఆస్టిగ్మాటిజం (వక్రదృష్టి)లను సరిచేయడానికి చేయబడుతుందన్నారు. రోగి వయస్సు కనీసం 21 సంవత్సరాలు అయివుండాలని,కనీసం ఒక సంవత్సరం పాటు స్థిరమైన దృష్టిని కలిగివుండాలని,అపవర్తన దోషం అతితక్కువగానూ, మితంగానూ ఉండాలని,రోగి కళ్ళు మంచి మందంగల కార్నియాలను కలిగివుండాలని,నీటికాసులు, కెరాటోకోనస్ లేదా కంటిశుక్లంలాంటి ఇతర కంటి వ్యాధులు ఉండకూడదన్నారు.లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ ద్వారా 20/25 లేదా అంతకంటే మెరుగైన (కళ్ళద్దాలు లేకుండా డ్రైవింగ్ చేయగలిగేంత స్పష్టంగా చూడగలిగే) దృష్టిని పొందడం, అద్దాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, చూపును త్వరిత గతిలో తిరిగి పొందడం, ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీలు అనేక రకాలుగా ఉన్నాయని, కంటి నిర్దిష్ట అవసరాల ఆధారంగా నేత్ర వైద్యులు సూచిస్తారన్నారు. లేసిక్ (లేజర్-అసిస్టెడ్ ఇన్ సిటు కెరాటోమిలేసిస్),పిఆర్‌కె (ఫోటోరిఫ్రాక్టివ్ కెరాటెక్టమీ), స్మైల్ (స్మాల్ ఇన్సిషన్ లెంటిక్యుల్ ఎక్స్‌ట్రాక్షన్), విధానాలు ఉంటాయన్నారు.రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది ఎటువంటి నొప్పి ఉండదన్నారు. ఈ సర్జరీ ప్రక్రియ లో లక్షలాది మంది సంతృప్త రోగులతో, లేసిక్ 30 సంవత్సరాలకు పైగా నిర్వహించబడుతోందన్నారు. ఈ చికిత్స ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు చాలా ఉన్నాయన్నారు. ఈ చికిత్స జరిగిన తర్వాత ఇకపై ఎప్పటికీ కళ్ళద్దాలు ధరించాల్సిన అవసరం ఉండదు అని చెప్పారు.లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది అందరికీ ఒకే విధంగా పనికొచ్చే పరిష్కారం కాదని, సరైన ప్రక్రియను నిర్ణయించడానికి అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులను సంప్రదించడం అవసరమని అని తెలిపారు.



# మంత్రి కందుల దుర్గేష్ తీరు రాజకీయ పరిపక్వతకు ప్రతీక

**అటు నియోజకవర్గ అభివృద్ధికి, ఇటు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి దుర్గేష్**
**మంత్రి దుర్గేష్ చూపుతున్న వ్యూహాత్మక దృష్టికోణం, సంయమనం ప్రశంసనీయం**
**కూటమి బలోపేతానికి సమష్టిగా పనిచేస్తున్నాం**
**కూటమిలో చిచ్చు రేగిందనడం హాస్యాస్పదం**
**సంకీర్ణ ప్రభుత్వంలో సవాళ్లను అధిగమిస్తాం**
**కూటమి ధర్మాన్ని పాటించి అందరి అభిప్రాయాలను గౌరవిస్తున్నాం..అమలు చేస్తున్నాం**
**బదిలీలు, పదవుల పంపకాల విషయంలో టీడీపీకి పెద్దపీట వేస్తున్నాం**
**టీడీపీ, బీజేపీ నేతలతో ఎలాంటి విభేదాలు లేవు..కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు**
**ప్రజలకు అండగా ఉంటామని వచ్చే నేతలనే పార్టీలోకి స్వాగతిస్తున్నాం**
**రాష్ట్రంలో నిడదవోలును అత్యుత్తమ నియోజకవర్గంగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం**
**నిడదవోలు జనసేన నాయకులు**



నిడదవోలు ఈ ఏప్రిల్ 17 మనం న్యూస్ కూటమి బలోపేతానికి సమష్టిగా పనిచేస్తున్నామని నిడదవోలు జనసేన నాయకులు స్పష్టం చేశారు. గురువారం నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ కూటమిలో కలకలం అంటూ వచ్చిన కథనాలపై స్పష్టతనిచ్చారు. కూటమిలో చిచ్చు రేగిందనడం హాస్యాస్పదమన్నారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా 15ఏళ్ల పాటు ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటుందన్న తమ అధినాయకుడి మాటకు కట్టుబడి తామంతా కలిసే ఉంటామన్నారు. అధినేత నిర్ణయానికి అనుగుణంగానే తాము నడుచుకుంటామన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో కూటమి నేతలతో కలిసి పనిచేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా పలు అంశాలపై వివరణనిచ్చారు. అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను కాపాడటం కోసం, వెలుగులు అందించే లక్ష్యంతో టీడీపీ, బీజేపీ, జనసేనలు కలిసి ఏర్పాటు చేసుకున్న కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలతో కలిసి ఉండాలన్నదే తమ అభిమతం అని తెలిపారు. ఈ క్రమంలో కొంత అసంతృప్తి ఉండటం సహజమేనని, అంతమాత్రాన కూటమిలో చిచ్చు రేగిందనడం హాస్యాస్పదమని వెల్లడించారు. కూటమి ధర్మాన్ని పాటించి ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి సమాచారం ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామన్నారు. కొన్ని సందర్భాల్లో క్షేత్ర స్థాయి నేతల వరకు పిలుపు ఆలస్యం కావొచ్చు అంతే తప్ప పిలవకపోవడమంటూ ఉండదని తెలిపారు. ఫోన్ లు, మెసేజ్ లు, లెటర్లు తదితర మాధ్యమాల ద్వారా అన్ని రకాలుగా సమాచారం అందరికీ అందుతూనే ఉందని పేర్కొన్నారు.అందరినీ చిరునవ్వుతో ఆత్మీయంగా పలకరించే వ్యక్తి మంత్రి దుర్గేష్ అని ఆయన మొదటినుండి టీడీపీ, బీజేపీ నేతలతో సఖ్యతగా ఉండాలనే తమకు చెప్పారని తాము కూడా అదే పాటిస్తున్నామన్నారు. తమ నేత దుర్గేష్ కు నిడదవోలు టికెట్ వచ్చింది మొదలు అటు నియోజకవర్గ అభివృద్ధికి, ఇటు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులు తీసుకువచ్చారని వివరించారు. ఒక్కొక్కటిగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. అంతేకాదు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రిగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యటిస్తూ పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి దుర్గేష్ తమ పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న తీరు ఒక రాజకీయ పరిపక్వతకు ప్రతీక అని పేర్కొన్నారు. మూడు భిన్న రాజకీయ దృక్కోణాలు కలిగిన పార్టీలు ఒకే వేదికపై పనిచేస్తున్న సమయంలో సమన్వయం సాధించడం, న్యాయంగా పదవుల పంపిణీ చేయడం చాలా సవాళ్లతో కూడుకున్న పని అని ఈ నేపథ్యంలో దుర్గేష్ చూపుతున్న వ్యూహాత్మక దృష్టికోణం, సంయమనం, సర్దుబాటు చేయగల సామర్థ్యం ప్రశంసనీయమని కొనియాడారు. నిడదవోలు నియోజకవర్గంలో మొదటి నుంచి జనసేన నేతలు, జన సైనికులు సంయమనంతోనే ఉన్నామన్నారు. కూటమి ధర్మాన్ని పాటించి మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గంలో చిన్న స్థాయి నుండి పెద్దస్థాయి తెలుగుదేశం పార్టీ నేతలకు అగ్రభాగం ఇస్తూనే ఉన్నారని తెలిపారు. స్థానిక తెలుగుదేశం నాయకత్వం చెప్పిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని అమలు చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయి టీడీపీ నాయకులను అందరినీ కలుపుకొని వారి సమస్యలు విని సావధానంగా పరిష్కరించడం గొప్ప విషయమన్నారు. నియోజకవర్గ పరిస్థితులను,వ్యవహరిస్తున్న తీరుపై క్షేత్రస్థాయిలో టీడీపీ నేతలతో ప్రత్యేకంగా మాట్లాడితే తాము ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో తెలుస్తుందన్నారు.బదిలీలు, పదవుల పంపకాల విషయంలో ప్రధానంగా నీటి సంఘాలు, సొసైటీ ప్రెసిడెంట్ల విషయంలో టీడీపీకే చాలా ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నీటి తీరువా సంఘాల ఎన్నిక విషయంలో టిడిపి వారికి కీలక ప్రాధాన్యత ఇచ్చి , వారి వారికి ఉన్న అనుభవం రీత్యా ఆ ఎన్నికల బాధ్యత కూడా వారి మీదే పెట్టడం జరిగిందన్నారు. నిడదవోలు టౌన్ లో గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ లో మూడు పార్టీలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కమిటీ సభ్యులను నియమించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో పేరెంట్స్ కమిటీల నియామక బాధ్యత, అనుభవరీత్యా టిడిపి వారికి అప్పచెప్పడం జరిగిందని వివరించారు. గ్రామ మహిళాసమాఖ్య, మండల మహిళా సమాఖ్య ఎన్నికల విషయంలో బ్యాలెన్స్ గా ముందుకు వెళుతూ టీడీపీ వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ మరియు ఇతర అభివృద్ధి పనుల విషయంలో కూటమి నాయకులు గ్రామ సభల్లో చర్చించుకుని నాయకుల అభీష్టం మేరకు, ప్రాధాన్యత పనులను సెలెక్ట్ చేసి పనులు చేయించామన్నారు. సొసైటీ 3 మెన్ నామినేటెడ్ పదవుల ఎంపిక విషయంలో కూటమి పార్టీల అభీష్టం మేరకు అభ్యర్థులను సెలెక్ట్ చేసి పెట్టుకోవడం జరిగిందని స్పష్టతనిచ్చారు. ఉద్యోగుల బదిలీల విషయంలో, నియామక విషయంలో ఎక్కడైనా కూటమి ధర్మాన్ని పాటిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల కార్పొరేషన్ ల డైరెక్టర్ ల నియామకంలో కూటమి ధర్మాన్ని పాటిస్తూ పదవులు కట్ట పెట్టడం అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఇందులో ఎక్కడా సొంత అజెండా లేదని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో కూటమి ధర్మం ప్రకారం నడుచుకొని సరైన గౌరవమిస్తూనే ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ చిన్న నేత గౌరవానికి భంగం కలిగేలా వ్యవహరించలేదు.. వ్యవహరించబోమన్నారు. జనసేన పార్టీ విధివిధానాలు, అధినేత పవన్ కళ్యాణ్ వ్యవహారశైలి నచ్చి పార్టీలోకి వచ్చేవారిని స్వాగతించడంలో తప్పేముందన్నారు. ప్రజలకు అండగా ఉంటామని వచ్చే నేతలనే పార్టీలోకి స్వాగతిస్తున్నామన్నారు. పదవుల పంపకాలు, సర్దుబాట్ల విషయం అధిష్టానాలు, అధినేతలు చూసుకుంటారని, దానిపై క్షేత్రస్థాయిలో మాట్లాడే హక్కు తమకు లేదన్నారు. అధినేతలు ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం చేస్తారని సూచించారు. కొందరు కావాలనే కూటమి మధ్య చిచ్చు పెట్టాలనుకుంటే అలాంటి విధానాలను ఏ పార్టీ సహించదన్నారు. అందరం కలిసి ప్రజలకు అండగా ఉండాలే తప్ప ఎవరిపై పెత్తనం ఉండకూడదని సూచించారు. తమకు ఎవరిపై ఏ కోపం లేదని పేర్కొన్నారు. తమను నిడదవోలు నియోజకవర్గ ప్రజలు విశ్వసించారు. ఆదరించి గెలుపు అందించారు. తమ నాయకుడిని మంత్రిని చేశారు. ఇన్ని చేసిన ఈ ప్రాంతానికి మేం ఎంత చేసినా రుణం తీర్చుకోలేమన్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా నిడదవోలు నియోజకవర్గ ప్రజల మంచికోసమే తాము పనిచేస్తామన్నారు. ఈ క్రమంలో ఎన్డీఏ సభ్యులు కూడా తమతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని, కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అన్ని పార్టీల నాయకులు తమతో సంతోషంగానే ఉన్నారని, తమ మధ్య ఏ విధమైన చిచ్చులు లేవని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో జనసేన సమన్వయ కమిటీ కమిటీ మెంబర్ పాలా వీరస్వామి జనసేన టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రంగా రమేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ షబ్బీర్, నిడదవోలు టౌన్ జనరల్ సెక్రెటరీ కొవ్వాడ బాలు బాలాజీ, జనరల్ సెక్రెటరీలు నగిడిబోయిన నాగరాజు, అచ్యుత పవన్, చెన్నాపురపు రాజు, జనసైనికులు, వీర మహిళలు జగన్నాథం కిషోర్, దర్సాని పార్వతి, మజ్జిరాల చిన్న, కాటం రాంబాబు, కనపర్తి అరుణ్, దార్ల నరేష్, సజ్జల గంగాధర్, వట్టిగర్ల శేషు, మద్దిరాల వెంకట నరేష్ లు పాల్గొన్నారు.

# కొత్తపేట కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా నేతల మోహనరావు.**
**ప్రధాన కార్యదర్శి బండారు రామకృష్ణ.**





కొత్తపేట ఏప్రిల్ 17 మనం న్యూస్. కొత్తపేట కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సీనియర్ న్యాయవాదులు సాకా ఏసురత్నం, ఎం.వి.వి.ఎస్. ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికకు ఎలక్షన్ కమిషనర్ గా ఎస్.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు అందురు ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ప్రెసిడెంట్ నేతలమోహనరావు, వైస్ ప్రెసిడెంట్ బీర తాతారావు (బి.టి.పాల్), జనరల్ సెక్రటరీ బండారు రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ నూకపెయ్యి రమేష్, ట్రెజరర్ గెద్దం శంకరుడు, లైబ్రరీ సెక్రటరీ దాసి బాలా ప్రతాప్, మహిళ ప్రతినిధి కడలి భవాని పద్మ ఎన్నికవ్వగా ప్రస్తుత బార్ ప్రెసిడెంట్ సత్యవాడ సందీప్ కుమార్ ఆధ్వర్యంలోని పలువురు న్యాయవాదులు వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ ప్రెసిడెంట్ లు, కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు ఎ.టి.ప్రభాకర్, ఆనంద శాస్త్రి, సబ్బెళ్ళ వేణుగోపాలరెడ్డి, పప్పుల రామదొర, కాకర రాజారావు, కె.ఎస్.ఎన్.రెడ్డి, జి.టి.నాయుడు, గూటం సునీల్ వర్మ, సత్య మోహన్, గుమ్మడి ప్రసాద్, ఎడ్ల ఆదినారాయణ, వై. వెంకటేశ్వరరావు, పి. డి.ప్రసాద్, పట్టా సత్యనారాయణ, రాఘవ రెడ్డి, కప్పల రాము, ఉందుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే రక్తదానం మిన్న

**ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు**




పాలకొల్లు, ఏప్రిల్ 17,మనం ప్రతినిధి :అన్ని దానాల కంటే రక్తదానం మిన్న అని పాలకొల్లు ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు అన్నారు.జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల నుండి రక్త సేకరణలో భాగంగా గురు వారం గ్రామ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగినది. బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ పాలకొల్లు ఎంపీడీవో ఆఫీస్ లో రెడ్ క్రాస్ బ్లడ్ డొనేషన్ ఇవ్వడం జరిగింది. ఎక్కువ మంది పంచాయతీల సెక్రటరీ లు పాలకొల్లు మండలం, యలమంచిలి,ఆచంట, పోడూరు మండలం లు నుంచి సెక్రటరీ లు సచివాలయం సిబ్బంది ఉన్నారు.ముందు గా బ్లడ్ డొనేషన్ ఇచ్చిన వారీ లో పంచాయితి కార్యదర్శిల సంఘం అధ్యక్షుడు పాలా శ్రీనివాస్ మరియు పాలకొల్లు మండల సెక్రటరీ ల అధ్యక్షుడు బంగారు శివ రామ కృష్ణ తదితరులు వున్నారు. ముందు గా బ్లడ్ కెంప్ స్థానిక ఎంపిడిఓ ఉమా మహేష్ స్వరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభంబించారు. డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు మెడికల్ డిపార్ట్ మెంట్ గుడాల హరి బాబు రెడ్ క్రాస్ ప్రతినిధుల పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్లో విపత్తులు స్పందన సేవలు పై అవగాహనా కార్యక్రమం





కొత్తపేట ఏప్రిల్ 17 మనం న్యూస్. విపత్తులు - ప్రమాదాలు జరిగేటప్పుడు వెంటనే ఏ విధంగా స్పందించాలి! దాని వలన జరిగే మేలు, ప్రతివారు ప్రమాదాలు జరగకుండా ఎలా రక్షించుకోవాలో అగ్నిమాపక అధికారి టి శ్రీనివాస్ విద్యార్థులకు వివరించారు.స్థానిక భాష్యం స్కూల్ ఆవరణలో అగ్నిమాపక వరోత్సవాలు సందర్భంగా ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్. రమాజ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిందే

**రైతులకు పూర్తిగా న్యాయం చెయ్యాలి.**
**పర్యావరణ ప్రజాభిసేకరణ సదస్సులో ఓఎన్జీసీ సంస్థను డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు.**





ఆలమూరు ఏప్రిల్ 17 మనం న్యూస్. ఓఎన్జీసీ సంస్థ ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధిని చేసుకోవడం మా హక్కు, అభివృద్ధిని చేసి తీరాలని ఆలమూరు మండలం పెదపల్ల గ్రామం ఓఎన్జీసీ స్టేషన్ వద్ద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. అలాగే 8110 కోట్ల రూపాయల ప్రాజెక్టుకు సంబంధించి ఓఎన్జీసీ సంస్థ కార్యకలాపాలు నిర్వహించడానికి చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలను సేకరించి వాటిని పరిశీలించాలన్నారు. సంస్థ కార్యకలాపాల విలువను బట్టి స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ఇవ్వాల్సిన వాటా హక్కును ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం కోరిన మేరకు నిధులను మంజూరు చేయాలని కోరారు. అలాగే సంస్థ కార్యకలాపాలు ప్రారంభించడానికి రైతుల నుండి భూములు లీజుకు తీసుకుంటున్నారని పని పూర్తయ్యాక రైతులను సంస్థ పట్టించుకోవడం లేదన్నారు. మరలా ఆ భూములు రైతులకు ఉపయోగకరంగా ఉండటం లేదని దాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తి న్యాయం చేయాలని ఓఎన్జీసీ అధికారులను కోరారు. గ్రామాల్లో రోడ్ల, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు 84.96 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఓఎన్జీసీ అధికారులకు ఎమ్మెల్యే సత్యానందరావు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టగుంటను పరామర్శించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 17 మనం న్యూస్ విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ గురువారం వీహెచ్పీ జాతీయ ట్రస్టి పుట్టగుంట సతీష్ కుమార్ ను పరామర్శించారు. పుట్టగుంట మామగారైన ఓలేటి వెంకట సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో తనకు సోదర సమానుడు,"అత్యంత సన్నిహితుడైన పుట్టగుంటను, గద్దె పరామర్శించారు. ఓలేటి వెంకట సత్యనారాయణ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. రైతుగా ఎం,ఎన్,పాలెంలో ఓలేటి మంచి గుర్తింపు పొందారని గద్దె ఈ సందర్భంగా కొనియాడారు. తెలుగు యువత స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘు తదితరులు పాల్గొన్నారు,

# షేక్ కలీషా కుటుంబానికి న్యాయం చేయండి

**- ఏపీ ఎన్‌జీజీవో నేతలు డీఎస్ఎన్ రెడ్డి, పి.రమేష్**



విజయవాడ ఏప్రిల్ 17 మనం ప్రతినిధి పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో పనిచేసి మరణించిన షేక్ కలీషాకు న్యాయపరంగా రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను మంజూరుచేసి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ ఎన్జీజీవో నేతలు జిల్లా పంచాయతీ అధికారిణి పి.లావణ్య కుమారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్‌లు డీపీవోతో మాట్లాడుతూ పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్‌లో ఫిట్టర్ గా 1981లో చేరిన కలీషా 2005లో పదవీ విరమణ చేసి 2024లో మరణించారని , వీరి సర్వీస్ కాలంలో సర్వీస్ రెగ్యులర్ కాలేదని తెలిపారు. కలీషా సర్వీసును సరైన విద్యార్హతలు లేవని రెగ్యులర్ చేయలేదని అప్పటి అధికారులు, సిబ్బంది సరైన సమాచారం పైఅధికారులకు పంపకపోవడం వల్ల రెగ్యులర్ కాలేదని వారి కుటుంబ సభ్యులు విద్యార్హత పత్రాలతో ఎన్జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యా సాగర్ వద్దకు వచ్చి చెప్పగా దస్త్రాన్ని పరిశీలించి కలీషా కుటుంబానికి న్యాయం జరిగేటట్లు చూడాల్సిందిగా సమస్యను డీపీవో దృష్టికి తీసుకెళ్లారు.ఎన్‌జీజీవో నేతల విజ్ఞప్తిపై డీపీవో లావణ్య కుమారి స్పందిస్తూ అన్ని విషయాలను విచారించి పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు పంపి కలీషా కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. డీపీవోను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమణ, మహిళా కార్యదర్శి శివలీల, విజయవాడ నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, సిటీ మహిళా కార్యదర్శి విజయశ్రీ ఉన్నారు.

# నూతన ఇసుక డిపో లు గుర్తింపు

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



అమలాపురం ఏప్రిల్ 17: మనం ప్రతినిధి కోనసీమ జిల్లాలో ఐదు సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచులను మే ఒకటో తేదీ నుండి ఇసుక త్రవ్వకాల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా ఇసుక కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం జిల్లా ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ,ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గోపాలపురం జొన్నాడ అమలాపురం రావుల పాడులలో నూతనంగా ఇసుక స్టాక్ డిపోలు గుర్తించి ఆమోదించినట్లు తెలిపారు. టెండర్ అమలు కమిటీ ఉచిత ఇసుక పాలసీ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఈ కమిటీలో డిఆర్ఓ సభ్యులుగా ఉంటారన్నారు. త్వరలో ఈ ఐదు సెమీ మెకానైజ్డ్ రీచులకు నోటి ఫికేషన్ జారీ చేసి టెండర్లు పిలిచి రానున్న మే ఒకటో తేదీ నుండి ఇసుక త్రవ్వకాలు నిర్వ హించి స్టాక్ యార్డు లకు తరలించేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో పాత వంతెనలు భద్రత దృష్ట్యా అంతర్గత రహదారులు వెంబడి 20 మెట్రిక్ టన్ను లకు మించిన ఇసుక లోడుతో ప్రయాణించే లారీలు యాజ మాన్యాలపై కేసులు బనాయించాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. నూతనంగా ఎంపిక చేసిన ఐదు సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు కు సంబంధించి అప్రోచ్ రోడ్లు స్టాక్ యార్డుల మార్గాలను బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, ఆర్డీవోలు పీ శ్రీకర్, కే మాధవి, ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము ఆర్డబ్ల్యూఎస్ డీ ఈ పద్మనాభం, జి ఎస్ డబ్ల్యూ ఎస్ టెక్నికల్ కోఆర్డినేటర్ సువిజయ్, రియాల్టీ ఇన్స్పెక్టర్ టి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మనం

శుక్రవారం 18 - 04 - 2025

## విపత్కర పరిస్థితులను దాటి విజయం వైపు విజయా డైరీ

### చైర్మన్ చలసాని ఆంజనేయులు



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 17 మనం న్యూస్ వీరవల్లి కృష్ణా మిల్క్ యూనియన్ కామదేనులో బుధవారం జరిగిన దాసాజనేయ ప్రతిష్ట వైభవంగా జరిగిందని అది మీ అందరి సహకారంతోనేనని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు, గురువారం సాయంత్రం వీరవల్లి కామదేను లో. జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ దాసాజనేయ ప్రతిష్ట మహెూత్సవానికి అనేకమంది ప్రముఖులు హాజరయ్యారని వారందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేసారు, కృష్ణా , గోదావరి జిల్లాలలోని 1200 గ్రామాల నుండి 25,000 వేల మంది కృష్ణా మిల్క్ యూనియన్ రైతులు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఇంతకంటే నాకేం కావాలని అన్నారు అందరి ఆశీర్వాదాంతో నేనింతటి వాడినయ్యానని అన్నారు, ప్రతి నిముషం ప్రజల్లో ఉండాలనేది నా ఆలోచన అని. అన్నారు, ఇదే స్పూర్తితో రైతాగానికి వెన్ను దన్నుగా ఉండాలానేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని అదే స్పూర్తితో తాను రైతాగానికి 100 శాతం సేవలందిస్తానని అన్నారు,

## 'ఆయుష్మాన్' కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలి.




పాలకొల్లు, ఏప్రిల్ 17,మనం ప్రతినిధి :వైద్య ఆరోగ్య శాఖ లోని నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మరియు సిహెచ్ఓ లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో పని చేయుచున్న వీరికి జీతభత్యాలు విషయంలో సమస్యలు తలెత్తాయి. వాటిని పరిష్కరించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కి నిరసన కార్యక్రమాలు చేపట్టుటకు వినతిపత్రం సమర్పించారు. అందులో భాగంగా ఈరోజు లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు గుడాల హరిబాబుకి వినతి పత్రం సమర్పించి తమ సమస్యల పరిష్కరించుటకు సహకరించాలని కోరారు. సి హెచ్ వో లుగా పని చేస్తున్న తమకు గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని. అలాగే ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని. 23% జీతం పెంచాలని. పని ఆధారిత ప్రోత్సాహకాలను సవరించాలని. ఈపీ ఎఫ్ ఓ పునరుద్ధరించాలని. క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని. ఎఫ్ ఆర్ ఎస్ నుండి మినహాయించాలని. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను ప్రకటించాలని.దీనికి సంబంధించిన మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుటకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని లంకలకోడేరు పి హెచ్ సి కన్వీనర్ గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి. సుజిత. రాజశ్రీ, యువతేజ. స్రవంతి. కృష్ణవేణి.లిఖిత, శైలజ, శిరీష, అన్న ఫ్రైస్, శ్రావణి, మార్త,తదితరులు పాల్గొన్నారు.

## ఏకత్వా పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలు




వీరులపాడు ఏప్రిల్ 17 మనం న్యూస్ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారు అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యం కావాలని అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. ఈ వారోత్సవాలలో భాగంగా కంచికచర్ల శాఖ ఫైర్ సిబ్బంది గురువారం ఉదయం వీరులపాడు మండలం లోని పొన్నవరం గ్రామంలో గల ఏకత్వా పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదం విద్యుత్ ప్రమాదం వాటర్ మొదలైనటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా తమను తాము కాపాడుకుని ఇతరులను కాపాడాలో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ముందుగా అగ్నిమాపక దళానికి సమాచారం ఇవ్వాలని అలాగే

**అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి త్వరగా సురక్షితంగా బయటకు వెళ్ళలని అన్నారు.**

అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా సహాయం చేయాలనే దాని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ మనోజ్ అమరనేని మాట్లాడుతూ అగ్ని భద్రత అంటే అగ్ని ప్రమాదాలను నివారించడానికి, వాటిని తగ్గించడానికి తీసుకునే చర్యలు ఇది ప్రాణ నష్టం ఆస్తి నష్టం తీవ్రమైన నష్టాలను నివారించడానికి సహాయపడుతుందని ప్రతి ఒక్కరికి అవగాహన చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య సాంబశివ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.ఏ. సి రామస్వామి రాజా మెమోరియల్ ఇంటర్ సిమెంట్ ప్లాంట్స్ వాలీబాల్ టోర్నమెంట్ 2025



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 మనం న్యూస్ రాంకో సిమెంట్ లిమిటెడ్, జయంతిపురం ఆధ్వర్యంలో పి ఏ సిరామస్వామి రాజా 131వ జయంతి ఉత్సవాల భాగంగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు పరిసర ప్రాంతాల్లోని సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కోసం వాలీబాల్ క్రీడా పోటీలునిర్వ నిర్వహిస్తున్నట్లు రాంకో సిమెంట్స్ వారు తెలియజేశారు.ఈ టోర్నమెంట్ 17 నుండి19 వరకు జరుగుతుంద నీకు తెలియజేశారు. గురువారం క్రీడా పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా రాంకో సిమెంట్ ప్రెసిడెంట్ ఆశిస్ కుమార్ శ్రీ వాస్తవ్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ వి ఆర్ కె మూర్తి, ఫరూక్ మహమ్మద్ సీనియర్ జనరల్ మేనేజర్ (అకౌంట్స్ అండ్ అడ్మిన్)హెచ్.ఆర్. రామకృష్ణ సాయి మరియు ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జండా ఆవిష్కరణ చేసి శాంతికి చిహ్నంగా పావురాలను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15 సిమెంట్ ఫ్యాక్టరీల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. రాంకో సిమెంట్ ఎంప్లాయిస్ లేడీస్ క్లబ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రెసిడెంట్ శ్రీ ఆశిష్ కుమార్ వాస్తవ్ మాట్లాడుతూ సిమెంట్ కర్మాగార ఉద్యోగులు అందరూ ఒకే కుటుంబ సభ్యులుగా ఉండి, ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఇది రాంకో సిమెంట్ స్థాపకుడు శ్రీ పి.ఏ. సి రామస్వామిరాజా ఆశయాలకు అనుగుణంగా నిర్వహించబడుతోంది అన్నారు.ఈ టోర్నమెంట్ ద్వారా ఉద్యోగుల మధ్య సాంఘిక ఐక్యత, ఆరోగ్యం మరియు క్రీడా ఆసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ మూడు రోజుల వాలీబాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలుఉత్సాహం, స్నేహభావంతో నిర్వహించడం జరుగుతుందని. విజేతలకు 19 తేదీన బహుమతులు ప్రదానం చేయబడతాయి అని హెచ్ఆర్ రామకృష్ణ సాయి తెలియజేశారు.

## నెలాఖరు లోగా ఈ కే వై సి చేయించు కోవాలి

### ఉదయ భాస్కర్



అమలాపురం ఏప్రిల్ 17: మనం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రతి రేషన్ కార్డుదారుడు ఈ -కే వై సి నమోదు ఈ నెలాఖరునాటికి తప్పనిస రిగా చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు ప్రతి తెల్ల రేషన్ కార్డుదారుడు తమకు వచ్చే బియ్యం పంపిణీ ఆగిపోకుండా ఉండాలంటే రేషన్ కార్డు ఈ -కే వై సి ని ఈనెలాఖరు లోగాతప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు

## నేడు ఎనుమరేషన్ కార్యక్రమం

కాట్రేనికోన ఏప్రిల్ 17 మనం న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మత్స్యశాఖ కమీషనరు, విజయవాడ వారి ఉత్తర్వుల అనుసరించి మన రాష్ట్రంలో సముద్ర జలాలలో ఏప్రిల్-15, నుండి జూన్-14 వరకు మొత్తం 61 రోజుల పాటు సముద్రంలో వేట నిషేద అమలులో ఉన్నది. ఈ 61 రోజుల పాటు సముద్రములలో మర పడవల(యాంత్రిక పడవల)ద్వారా వేట చేయరాదు, కాబట్టి ఈ 61 రోజుల వేట నిషేధం కాలములో ప్రతి కుటుంబానికి(రేషన్ కార్డు ఆధారంగా) రూ.20,000/- రూపాయలు చొప్పున .26 వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వేట నిషేధ భృతిని అందించడం జరుగుతుందని ప్రభుత్వం వారు తెలియజేసియున్నారు. ఇందు నిమిత్తం లబ్ధిదారుల జాబితాలను తయారు చేయుటకు .18 తేదీ అనగా శుక్రవారం యాంత్రిక పడవల వున్న ప్రతీ గ్రామంలో ఎనుమరేషన్ చేయడం జరుగుతుంది.

1. మేకనైజిడ్ (సోనా బోట్-) వున్న వారికి - 8 మంది లబ్ధిదారులుచొప్పున
2. మోటరైజిడ్ బోట్లు(మర పడవ- ) -6 మంది లబ్ధిదారుల చొప్పున ఎనుమరేషన్ చేయడం జరుగుతుంది 1. బలుసుతిప్పా ఎఫ్ ఎల్ సి

బలుసుతిప్పా -469
గొల్లగరు వు 17
మగసాని తిప్ప - 37
2. కొత్తపాలెం ఎఫ్ ఎల్ సి
కొత్తపాలెం -95
మొల్లేటిమోగ -80
పోరా -55
పల్లం -62
రాజానగరం -4
నాగపట్నం -2
గచ్చ కాయల పోరా -3
చిర్రయాణం - 8
కందికుప్ప - 2

కాట్రేనికోన మండలం నకు సంబంధించి మొత్తం 834 బోట్లు కు శుక్రవారం ఎనుమరేషన్ చేయడం జరుగుతుందని ఎఫ్ డి ఓ గోపాల కృష్ణ తెలిపారు కావున అందరు బోట్ యజమానులు మరియు వారి కళాశీలు ప్రభుత్వం నిబంధనల ప్రకారం విధిగా ఎనుమరేషన్ చేయించు కోవలసిందింగా కోరుచున్నారు . ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఎనుమరేషన్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శుక్రవారం ఒక్క రోజు మాత్రమే ఎనుమరేషన్ చేయబడుతుంది. కావున ప్రతి బోట్ యజమాని మరియు కళాశీలు క్రింది తెలిపిన వారి వారి వివరములను ఎనుమరేషన్ చేయు టీం నకు అందజేసి, అందరూ కలసి బోట్ పై పోటో తీయించుకోవలసినదిగా తెలిపారు 1. దరఖాస్తు

2. బోట్ రిజిస్ట్రేషన్ కాపీ
3. బోట్ లైసెన్స్ కాపీ
4. ఆధార్ కార్డు కాపీ(యజమని మరియు వారి కళాశీలు)
5. రేషన్ కార్డు కాపీ (యజమని మరియు వారి కళాశీలు)
6. బ్యాంకు పాస్ బుక్ కాపీ (యజమని మరియు వారి కళాశీలు)

### పద్య, సాహిత్య, కళ

## రంగాలలో సి వి వి సత్యనారాయణమూర్తి ప్రతిభ ప్రత్యేకం



పాలకొల్లు, ఏప్రిల్ 17,మనం ప్రతి నిధి పద్య, సాహిత్య, కళ రంగాలలో సి వి వి సత్యనారాయణమూర్తి ప్రత్యేక ప్రతిభను చాటుకుంటారనిపద్య, సాహిత్య, కళ రంగాలలో సి వి వి సత్యనారాయణమూర్తి ప్రత్యేక ప్రతిభను చాటుకుంటారని పలువురు వక్తలు అన్నారు. కేవీఎం ఛాంబర్ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ సీవివి సత్యనారాయణ మూర్తి రాష్ట్రలిస్థాయి ఉగాది పురస్కారం అందుకున్న సందర్భం గా చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో బుధవారం రాత్రి డాక్టర్ కే ఎస్ పి ఎన్ వర్మ అధ్యక్షతనలి జరిగిన సత్కార సభలో డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్లి గురు సహస్రావధాని మాట్లాడుతూ భువన విజయం ఇలాంటి పౌరాణిక పద్య రూపకం లో భట్టు మూర్తి పాత్ర సి వి వి కే సాధ్యమని ప్రశంసించారు. నాటక పరిషత్తుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావులి మాట్లాడుతూ సి వి వి పద్యగానం వసంతంలో కోయిల రాగం ల ఉంటుందన్నారు. డాక్టర్ధ్రువటపల్లిసత్యనారాయణమూర్తిలి ,డాక్టర్చినిమిలిసత్యనారాయణరావు ,జీవీకేరామారావు , వంగానరసింహారావు , కొట్టి భాస్కరరావు,కేవీ కృష్ణ వర్మ కారుమూరి శ్రీరాములు, యర్రంశెట్టి వెంకటరత్నం , రెడ్డప్ప దవేజి ,తాళాబత్తుల వెంకటేశ్వరరావు, గుడాల హరిబాబు, కారుమూరు వెంకట నరసింహారావు, , మామిడిశెట్టి శ్రీనివాస్, అప్పినీడు పోతరాజు తదితరులు మాట్లాడారు. సివివిసత్యనారాయణమూర్తిలి దంపతులను పలు కళా సంస్థల ప్రతినిధులు , పట్టణ ప్రముఖులు, కళాకారులు, సాలువతో సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ముందుగా సీనియర్ కళాకారుడు ధంపూరి దుర్గాప్రసాద్ దుర్యోధన ఏకపాత్రలి అభినయం, పోకల జ్యోతి భరత్ శిష్యలిబృందం చే కూచిపూడి నృత్యలి ప్రదర్శనలు అలరించాయి.

## వాడపల్లి అభివృద్ధి పనులను పరిశీలించిన స్థపతి డిప్యూటీ కమిషనర్







ఆత్రేయపురం ఏప్రిల్ 17 మనం న్యూస్. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులను స్థపతి డిప్యూటీ కమిషనర్ పి. పరమేశప్ప, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రదరరావు తో కలిసి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిధిలో జరుగుతున్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ ముఖద్వారం ఏర్పాటు కై అనువైన ప్రదేశాలు పరిశీలించి పలు చూచనలు చేశారు. అదేవిదంగా అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన కోనేరు నిర్మాణ పనులను, భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న టాయిలెట్స్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆగమ సలహాదారు ఖండవిల్లి సూర్యనారాయణచార్యులు, డిఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం కుటుంబానికి ఆర్థిక భరోసా

### మృతురాలు కుటుంబానికి రూ 5 లక్షల అందజేసిన మంత్రి రామానాయుడు.



పాలకొల్లు, ఏప్రిల్ 17,మనం ప్రతినిధి :పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి గ్రామానికి చెందిన మృతురాలు తలుపూరి విజయలక్ష్మి కుటుంబానికి టిడిపి సభ్యత్వ బీమా పథకం కింద రూ 5 లక్షల రూపాయల చెక్కును మంత్రి రామానాయుడు అందజేశారు. సుమారు మూడు నెలల క్రితం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె లారీ కిందపడి మృతి చెందింది. ఆమె వంద రూపాయల టిడిపి సభ్యత్వం కలిగి ఉండడంతో ప్రమాద బీమా కింద తెలుగుదేశం పార్టీ ద్వారా బీమా సొమ్ము మంజూరయింది. చెక్కును అందించిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం గా వంద రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల బీమా సొమ్ము ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. దేశంలోనే పార్టీ సభ్యత్వం ద్వారా భీమా వర్తించడం ప్రధమమన్నారు. యువనేత, మంత్రి నారా లోకేష్ ఆలోచనతో, కృషితో కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణి



అమలాపురం ఏప్రిల్ 16: మనం ప్రతినిధి దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా పలు కార్యక్రమాలను వారి సంక్షేమానికి అమలు చేస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు దివ్యాంగులకు ఉపకరణాలను డిఆర్ఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల స్వతంత్రతను, చలన శీలలతను జీవన నాణ్యతను మెరుగు పరచడానికి విద్యను అభ్య సించేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికి అవసరమైన సహాయక పరికరాలను అందించడం శుభ పరిణామమన్నారు ఈ పంపిణీ జిల్లా సర్వ శిక్ష అభియాన్ విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కదలలేని వారికి వీల్ చైర్లను పంపిణీ చేశారు ఊతకర్రలు నడవడానికి సహాయ పడతాయని,చేతి కర్రలు బ్యాలెన్స్ మద్దతు కోసం, వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి యంత్రాలు,దృష్టి లోపం ఉన్నవారికి. కంటి అద్దాలు,అంధుల చదవడం రాయడం కోసం బ్రెయిలీ లిపి స్లేట్ ,దివ్యాంగులకు చేతులు కాళ్లు అవయవాలు కోల్పోయిన కృత్రిమ అవయవాలు, చలన శీలతను పెంచడానికి మూడు చక్రాల వాహనాలు అంధులకు మార్గనిర్దేశం చేయడానికి అధునాతన స్టిక్స్ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ప్రత్యేక ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష, కలెక్టరేట్ ఏఓ కే కాశీ విశ్వేశ్వర రావు, కోఆర్డినేటర్లు ఎంబీబీ సత్యనారాయణ భీమారావు దివ్యాంగులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన హేమాద్రి ప్లాంట్ ను వెంటనే పున ప్రారంభించాలి

### జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు

### కర్మాగారం యాజమాన్యం ప్రతినిధులతో చర్చలు





జగ్గయ్యపేట ఏప్రిల్ 17 మనం న్యూస్ఆగిపోయిన హేమాద్రి ప్లాంట్ ను వెంటనే కూడా ప్రారంభించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం కర్మాగారాన్ని సందర్శించి ప్లాంట్ ఇన్చార్జి శ్రీనివాసరావు తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూకోల్ విద్యుత్ రేట్ పెరగడం వల్ల చిన్న చిన్న పరిశ్రమలు లాకౌట్ అయ్యే ప్రమాదం ఉంది అనిహేమాద్రి సిమెంట్ డిస్పాచ్ బ్రేక్ అయినప్పటికీ లాకౌట్ అవ్వకుండా ప్రభుత్వం రాయితీ కల్పించాలి అని డిమాండ్ చేశారు.ఆగిపోయిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఎస్ ఆర్ ఎమ్ గ్రూప్ సౌజన్యంతో హేమాద్రి పరిశ్రమను డిస్పాచ్ కొనసాగిస్తున్న యాజమాన్యం ప్రస్తుత సిమెంటు పరిశ్రమలు లాభాలు బాటలో లేనప్పటికీ ఓల్డ్ పరిశ్రమ క్వాలిటీ కలిగిన హేమాద్రి సిమెంట్ అయినప్పటికీ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిమెంటు డిస్పాచ్ తయారవ్వటానికి కోల్ టన్నుకి 12,000 అదనంగా పెంచినప్పటికీ సిమెంటు 300 రూపాయలు గిట్టుబాటు ధర కలిగించకపోవడం వల్ల పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని హేమాద్రి సిమెంట్ ఫ్యాక్టరీ పరిశీలించుటకు వచ్చిన వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు .హేమాద్రి ప్లాంట్ ఇంచార్జ్ శ్రీనివాస్ రావు ని కలిసి పరిశ్రమను పరిశీలన చేసి అనేక విషయాలు శ్రీనివాస్ ద్వారా తెలుసుకొని డిస్పాచ్ ఆగి ఉన్న పరిశ్రమను యధాతధిగా పున ప్రారంభించాలని తన్నీరు నాగేశ్వరావు కోరారు. ఆగి ఉన్న చుట్టుపక్కల గ్రామాల కార్మికుల సమస్యలు తెలుసుకొని ఈ విష యం పై కూటమి ప్రభుత్వం నత్త నడక నడుస్తున్నటువంటి సిమెంటు పరిశ్రమలకు ప్రభుత్వం సిమెంట్ కి తగిన గిట్టుబాటు ధర కల్పించాలని జీఎస్టీ పరంగా కూడా రాయితీ కల్పించాలని వారికి ఉన్న ఇబ్బందులను వారికి అయ్యే అదనమైన ఖర్చును ప్రభుత్వం గుర్తించి అనేక విధాలుగా సబ్సిడీ కల్పించాలని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం వెంటనే ఫ్యాక్టరీ నీ పునః ప్రారంభించాలని తన్నీరు కోరారు .ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, నియోజకవర్గ బీసీ సెల్ విభాగ అధ్యక్షుడు జవ్వాజి నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి నాగరాజు, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ భాదితునికి గుడ్ సీడ్ ఫౌండేషన్ రూ.50 వేలు ఆర్థిక సాయం.



అమలాపురం ఏప్రిల్ 17 మనం ప్రతినిధి .అల్లవరం మండలం దేవగుప్తం, అరవచెరువు గ్రామానికి చెందిన పోతుమూడి ప్రేమ్ చంద్ కు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు ప్రేమ్ చంద్ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు.గురువారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.50 వేలు చెక్ ను ప్రేమ్ చంద్ కు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు ప్రేమ్ చంద్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను,నేలపూడి సుగంధ కుమార్,కంచర్ల జాన్సన్,రొక్కాల బాబ్జీ,పోతుమూడి అభి, పందిరి సుబ్బరాజు,నేరేడుమిల్లి శ్రీనివాసరావు,దాకారపు బాలాజీ,నాగాబత్తుల రాంబాబు,కటికిదల రెడ్డి,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు



రావులపాలెం ఏప్రిల్ 17 మనం న్యూస్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట సిడిపిఓ ఎ.గజలక్ష్మి ఆదేశాలు మేరకు మండలపరిధి ఊబలంకలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ హిమశ్రీ, పొడగట్లపల్లిలో నాగసత్యవేణి అంగన్వాడీ సెంటర్ లో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్ వైజర్ లు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యంతో పాటు అమృతంలా పనిచేస్తుందన్నారు. గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా వివిధ వ్యాధులను దూరం చేయవచ్చునన్నారు. గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. అలాగే ఆకుకూరలు, కాయకూరలు తప్పనిసరి గా తీసుకోవాలని సూచనలిచ్చారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే వెయ్యి రోజులు, పోషణ్ ట్రాకర్, ఎపిపి లో మోడ్యుల్స్ ఎన్రోల్ మెంట్, గృహ సందర్శన, సూసామ్ పెరుగుదల ప్రక్రియ గూర్చి వివరించి పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, అధికసంఖ్యలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.